
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
06 మే 2026
పేజీలు 8





# రైతు పక్షపాతిగా రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వం

- రైతు సంక్షేమమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు
- రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ అమలు
- రాష్ట్ర స్థాయి రైతు మేళాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వార్త వివరాలు మెయిన్ 3లో

# తెలంగాణలో రైతులకు అష్టకష్టాలు

## పంట కల్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డుల్లో నానాయాతన

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**నర్సంపేట మే 5 ( జనం సాక్షి)** : నర్సంపేట మార్కెట్‌లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించినప్పుడు, కాంగ్రెస్ పాలనలో వాళ్లు పడుతున్న కష్టాలను రైతులు నాతో పంచుకున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో... కరోనా ఆపత్కాలంలో కూడా సరిపడా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల పండించిన ప్రతీ గింజను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. గుర్తు చేశారు. ధాన్యాన్ని, మక్కలను, శనగలను, ఇతర పంటలను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి వారాలు గడుస్తున్నా.. ఈ కాంగ్రెస్ రైతు ద్రోహులు పంటలు కొనకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల పట్ల ఈ నిర్లక్ష్యాన్ని వీడకుంటే, బీఆర్ఎస్ శ్రేణులు ఉద్యమబాట పట్టి ప్రభుత్వం మెడలు వంచడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. 2,460 రూపాయల మద్దతు ధర ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వం మక్కలు కొంటలేదని, తీవ్రమైన ఎండలు, అకాల వర్షాల వల్ల కల్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పంటల కొనుగోళ్లు ప్రారంభించకుంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రులు, రాజ్యసభ సభ్యులు, మాజీ జెడ్పిటిసిలు, సర్పంచులు ఎంపీటీసీలు. కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగు ఆరోగ్యానికి మెరుగు!

- వేసవిలో శరీరానికి చల్లదనం
- దాహార్తిని తీర్చడంలో దోహదం
- సల్లతోనూ ఆరోగ్యం పదిలం
- బోలెడు పోషకాలు... మరెన్నో ప్రయోజనాలు...





*చెన్నారావుపేట, మే 05( జనం సాక్షి): వేసవి తాపం నుండి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దాహం తీర్చుకునేందుకు మనం ప్రతిరోజు చల్లటి నీరు, కొబ్బరి బోండా, జ్యూస్ పానీయాలు వంటి వాటిని ఎక్కువగా తీసుకుంటాం. తద్వారా శరీరానికి చల్లదనం చేకూరుతుంది అయితే శరీరాన్ని చల్లబరిచే పదార్థాల్లో పెరుగు, మజ్జిగ( సల్ల ) అత్యంత ప్రధానమైనవని గుర్తించాలి. దేహానికి శక్తినిచ్చే ఆహార పదార్థాల్లో పెరుగు చాలా ముఖ్యమైనది. ఒక పూట పెరుగన్నం రెండున్నర గంటల వరకు ఆకలిని ఆపుతుందనడంలో అతిశయోక్తి లేదు. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సల్లతోను చల్లబడవచ్చని కొందరు గట్టిగా నమ్ముతారు. కాబట్టి చిన్నల నుంచి పెద్దల దాకా పెరుగు, సల్లతో ఇష్టంగా ఆహారాన్ని తినవచ్చు. అంతేకాక ఆరోగ్యాన్ని హాయిగా కాపాడుకోవచ్చు. పెరుగు, సల్ల తీసుకుంటే కలిగే లాభాలు వాటి ద్వారా లభించే పోషకాలు ఏంటో తెలుసుకుందాం.*

శాఖాహార భోజనంలో పెరుగు అత్యంత కీలకమైనది. 89 శాతానికి పైగా నీటిని కలిగి ఉండే పెరుగులో నాణ్యమైన ప్రోటీన్లు దాదాపు అన్ని రకాల ఏమైనో యాసిడ్లు, కాల్షియం తగిన రీతిలో లభిస్తాయి. గడ్డ పెరుగు కమ్మగా ఉంటుందని అతిగా తీసుకుంటే అజీర్ణం చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పులి మీద పెరుగును తీసుకోవడం వల్ల ఆరోగ్యం కాదు. స్థూలకాయం వస్తుందనుకునేవారు ఎప్పటికీ లావుగా ఉన్నవారు పెరుగుకు దూరంగా ఉంటే చాలా మంచిది. మీగడ పెరుగును తేనెతో కలిపి ఉదయాన్నే ముఖానికి పట్టిస్తే చక్కటి వర్చస్సు వస్తుంది. పెరుగు, శనగపిండి, వేప పొడి, చిటికెడు పసుపు చేర్చి నిత్యం నలుగు పెట్టుకుంటే చర్మం కాంతివంతంగా తయారవుతుంది. కోడిగుడ్డు పచ్చసోనతో కండిషనల్ గా పెరుగును తలకు పట్టిస్తే శిరోజాల పెలుసుతనం తగ్గుతుంది. అరికాళ్ళు పగిలి రక్తం వస్తుంటే పెరుగు, నిమ్మరసం, వేప పొడి, పసుపు కలిపి పాదాలకు పట్టిస్తే సమస్యను తగ్గించుకోవచ్చు.

ఒక వంతు పెరుగులో 4 వంతుల నీరును చేర్చి పలుచగా సల్ల చేసి తాగితే ఆరోగ్యం చాలా బాగుంటుంది. పెరుగు తీసుకోవాల్సి వస్తే దానికి చక్కెర, తేనే లేదా ఉసిరికాయ చేర్చి తినవచ్చు. తిన్న ఆహారం విషతుల్యమైన పెరుగును చక్కెరతో కలిపి తీసుకుంటే చక్కటి ఫలితం ఉంటుంది. సల్లలోనూ అద్భుతమైన పోషక విలువలు ఉన్నాయి. పెరుగులో మీగడ తీసిన తర్వాత ప్రోటీన్లు, ఖనిజ లవణాలు, క్యాల్షియం, ఇతర విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. వెన్న తీసిన గ్లాసు సల్లలో 90 కేలరీల శక్తి ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది వరప్రసాదం లాంటిది. దీన్ని తాగడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. రాత్రిపూట అన్నంలో చల్లపోసి నానబెట్టి ఉదయం కొత్తిమీర, ఉల్లిపాయ కలిపి తినడం వల్ల బక్క పల్చగా ఉన్నవారు పుష్టిగా తయారవుతారు. అదేవిధంగా సల్ల జీర్ణశక్తిని పెంచుతుంది. అంతేకాదు శరీరానికి కాంతిని కూడా ఇస్తుంది. ఇక గర్భిణీలకు ఇది చాలా మంచిది. ఒక వంతు పెరుగును 4 వంతుల నీటిని చేర్చి పలుచగా చిలికితే తయారైన దాన్ని మజ్జిగ అంటారు. దీనిని సేవించడం శరీరానికి ఎంతో మంచిది. పెరుగు తాగాల్సి వస్తే దానికి కొంచెం నీరు, పంచదార, ఉసిరికాయలు చేర్చి తాగితే శరీర ఉష్ణోగ్రత తగ్గడంతో పాటు వడదెబ్బ నుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చు. వెన్న తీసిన మజ్జిగలో 40 క్యాలరీల శక్తి ఉంటుందని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. శరీర బరువు మిగితా 9లో



# కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలిపేందుకే రైతు సదస్సు

- రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్
- బీఆర్ఎస్ నేతలు బండా ప్రకాష్, దయాకర్ రావు, వినోద్, వినయ్ భాస్కర్

**హనుమకొండ ప్రతినిధి, మే 5 (జనంసాక్షి) :** రైతుల విషయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు అన్నింటిని విస్మరించిందని, రైతులను గాలికి వదిలివేసిందని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ఆరోపించారు.హంటర్ రోడ్ రైతు సంగ్రామ సదస్సు వేదిక వద్ద మంగళవారం బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.

వార్త వివరాలు మెయిన్ 7లో

# పశువుల స్మగ్లర్ల బీభత్సం

## చలనచిత్రాన్ని తలపించేలా భారీ ఛేజింగ్

### సమాచారం ఇచ్చిన యువకుడి పై దాడి



హన్మకొండ ప్రతినిధి మే 5 (జనం సాక్షి) :హను మకొండలో పశువుల స్మగ్లర్ల బీభత్సం. సృష్టిం చారు.జాతీయ రహదారిపై చలనచిత్రాన్ని తలపించేలా భారీ ఛేజింగ్ చేశారు పశువుల ను అక్రమంగా తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం తెలిపిన యువకుడి కారును ఇన్నోవాతో ఢీకొట్టి, ఇనుప రాడ్‌తో దాడి చేయడం జరిగింది బాధితుడి బ్రీజా కారును ఎత్తుకెళ్లారు పోలీసులకు సమాచారం తెలపడంతో అప్రమత్తమై రంగంలోకి దిగిన పోలీసులు టెక్నాలజీ సహాయంతో గంటల వ్యవధిలోనే నలుగురు నిందితులను అరెస్టు చేసి పరారీలో ఉన్న కంటైనర్ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు కంటైనర్ నుండి 89 మూగజీవాలు బయటపడడం జరిగింది రక్షించిన 89 మూగజీవాలు గోవులను ధర్మసాగర్ గోశాల కు తరలించడం జరిగింది చాకచక్యంగా టెక్నాలజీతో పట్టుకున్న కేయుసి పోలీసులకు పలువురు ప్రశంసలు కురిపించారు 20 లక్షల విలువ చేసే పశువులు మూడు భారీ వాహనాలు సీడ్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు

# పేరుకే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు

### గన్ని సంచుల కొరత ఇబ్బందులు పడుతున్న రైతులు



టేకుమట్ల మే 05 జనంసాక్షి ఒక్క గింజను కొన్న దాఖలాలు లేవు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షులు ఎలుకటి రాజయ్య మాది గ.మక్కల కొనుగోలు కేంద్రాలు పేరుకే ఉన్నాయని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజ య్య మాదిగ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండల కేంద్రంలోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయ న మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు గన్ని సంచులు అందించే నాథుడే లేదని, ఇప్పటివరకు ఒక్క గింజను కూడా కొనుగోలు చేసిన పరిస్థితి లేదని, కల్లాల దగ్గర రైతులు ఎండకు అవస్థలుపడుతున్నారని వాతావరణం మార్పుల మూలంగా వర్షం వచ్చే పరిస్థితి ఉందని, టార్పాలిన్ లేక ధాన్యం తడిస్తే రైతులు ఆరుగాలం కష్టపడి పనిచేసిన పంట వర్షార్ప ణం అయ్యే అవకాశం ఉందని, ఇకనైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో సౌక ర్యాలు కల్పించి, ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో గజ్జి రాజయ్య, ఎల్లయ్య, చిలుక కుమార్, దసారాపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దుదాం

### పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్



చెన్నారావుపేట, మే 05( జనం సాక్షి): మండల లోని పాపయ్యపేట గ్రామంలో మంగళ వారం గ్రామ పంచాయతీ కార్యా లయం ఆవరణలో గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎఫ్ఓ స్వచ్ఛంద సంస్థ ఎస్ పిఓ ఝాన్సీ రాణి, శృతి, రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ పాపయ్య పేట గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు, గ్లాస్ లు విడతల వారీగా వాడడం తక్కువ చేయాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాస్ ల వాడకం వలన క్యాన్సర్ వంటి జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందుకే ప్లాస్టిక్ కవర్లు,గ్లాస్ లు వాడకూడదని అన్నారు .అలాగే ఎస్ పిఓ ఝాన్సీ రాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, గ్లాస్ లు వాడడం వలన కలిగే నష్టాలను వివరించారు.అలాగే రైతులు పంటలకు వాడే పురుగు మందులు,యూరియా చాలా తక్కువ మోతాదులో వాడడం వలన చాలా ఆరోగ్యంగా ఉంటామని పురుగు మందులు, యూరియా తక్కువగా వాడి పంటలు పండించే రైతులు మొగిలి ప్రతాప్ రెడ్డి, మొర్రి మల్లయ్య, మొగిలి తిరుపతి రెడ్డి లను ప్రశంసలతో కొనియాడారు. ప్రతి ఒక్క రైతు పురుగు మందులు, యూరియా తక్కువ మోతాదులో వాడి మన పిల్లలకు మంచి ఆరోగ్య వంతులను చేయాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డ్ మెంబర్ గుర్రం రవి, మేడి మాధవి,మరపల వీరస్వామి, బండి రమేష్, మొగిలి కేశవరెడ్డి, మొర్రి కట్టయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# జనగ్రహ సభను విజయవంతం చేయండి

### బిజెపి రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్



బచ్చన్నపేట మే 5 ( జనం సాక్షి):ఈ నెల 10 వ తేదీ నా జరుగు దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన గ్రహ బహిరంగ సభను జయప్రదం చేయాలనిబిజెపి రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్ అన్నారు. మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనతో ఆగిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వం కుటుంబ నీతిని ద్వంద వైఖరిని ప్రజలకు తెలియజేయడానికి నరేంద్ర మోడీ రాష్ట్రానికి వస్తున్నారని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయమని రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని రకాలుగా వైఫల్యం చెందుతుందని గడిచిన రెండున్నర సంవత్సరాలలో రైతులకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కింది అని ఎద్దేవ చేశారు. ఇప్పటివరకు విద్యా ర్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కూడా చెల్లించలేని దౌర్భాగ్యస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి గ్రామ సర్పంచ్ బెజడి సిద్దులు.మనసాన్ పల్లి గ్రామ సర్పంచ్ గీస సందీప్, జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, బీజేపై ఎం మండల ఉపాధ్యక్షులు కక్కెర్ల గణేష్, జిల్లా నాయకులు దొంతుల చంద్రమౌళి, గద్దం శ్రీను,సాయితేజ, రాంబాబు, చంద్రమౌళి, మండల నాయకులు పాల్గొన్నారు

# గోవులను రక్షించే క్రమంలో చట్టాలను అతిక్రమించ వద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



వరంగల్ బ్యూరో, మే 05 (జనం సాక్షి)గోవుల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాలను అతిక్రమించ వద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. మూగ జీవాల అక్రమ రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై వరంగల్ కమిషనరేట్ పరిధిలోని గో రక్షణ కమిటీలతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా మూగ జీవాల అక్రమ రవాణాకు నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై గో రక్షణ సమితి సభ్యులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ కమిషనరేట్ పరిధిలో గోవు ల అక్రమ రవాణాను అడ్డుకునేందుకుగాను వరంగల్ పోలీస్ కమిష నరేట్ సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతం వాహన తనిఖీలు నిర్వహించబడుతాయని. ఇందుకోసమని ప్రత్యేకం గా పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని. అదే విధంగా గోవుల అక్రమ రవాణా జరుగుతున్నట్లుగా సమాచారం వుంటే తక్షణే పోలీసులకు సమాచారం అందించాలి కాని గోవులను రక్షించాలనే క్రమంలో గో రక్షణ కమిటీ సభ్యులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని. ముఖ్యంగా ఇదే సమయంలో అక్రమంగా గోవుల తరలిస్తున్న వాహనాలను అడ్డుకునేందుకు రక్షణ కమిటీ సభ్యులు వాహనాలపై రవాణా చేస్తున్న వాహనాన్ని వెంబడిస్తూ వేగంగా వాహనాలను నడపటం చాలా ప్రమాదకరమని, అలాగే అక్రంగా మూగ జీవాలను తరలిస్తున్న వాహనాలను అడ్డుకునే సమ యంలో నిందితులు దాడులకు పాల్పడే అవకాశాలతో పాటు శాంతి భద్రతలు సమస్యలు రావచ్చని, మీరు కూడా ప్రమాదంలో పడే అవకాశాలు వున్నాయని, ఇకపై స్థానికంగా వున్న గో రక్షణ కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లను స్థానిక పోలీసులతో షేర్ చేసుకోవడం ద్వారా నకలీ ఫోన్ కాల్స్‌ను కట్టడి చేయవచ్చని, దీని ద్వారా త్వరితగతిన గోవులను రక్షించే అవకాశం కలుగుతుందని. మూగ జీవాలను అక్రమంగా తరలించే వారిని పట్టుకోవడం పోలీసుల బాధ్యతని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తెసుకోబ డుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్‌కుమార్, ఐపిఎస్ మనిషా నేహ్ర,ఏసిపిలు జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భీంశర్మ, సతీస్‌బాబు, రవీందర్ రెడ్డితో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు, గో రక్షణ, బంజరంగ్, విశ్వహిందు పరిషత్‌కు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

బచ్చన్నపేట మే 5 ( జనం సాక్షి): తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నటు వంటి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు . మంగళవారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్లో జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతు బలంగా ఉంటేనే దేశం అభివృద్ధి సాధ్యమని మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి అవసరమని, ముఖ్యంగా ఆయిల్ పామ్ పంట రైతులకు స్థిరమైన ఆదాయం ఇచ్చే లాభదాయక పంటగా నిలుస్తుందని వివరించారు. ప్రభుత్వం ఎకరానికి 42,000 వరకు ఆర్థిక సహాయం, ఉచిత మొక్కలు, వ్యవసాయ పరిక రాలపై సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆయి ల్ పామ్ సాగును విస్తరించి ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో జిల్లాలోని రైతులు.అధికారులు. సర్పంచులు.ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి జన్మదిన వేడుకలు

శాయంపేట ,మే 5 (జనం సాక్షి) శాయం పేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ బ్యూరో, మే05,(జనంసాక్షి)** సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను పూర్తిచేయాలని అన్నారు. సిఎంఆర్ కు సంబంధించిన వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీలో వెనుకబడిన మిల్లర్లు, ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. అన్ని మిల్లులలో, మిల్లులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రికార్డుల నిర్వహణకు సంబంధించి అధికారులు, మిల్లర్లకు అవగాహన కల్పించాలని వివరించారు. సీఎంఆర్ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యపు సంచులు ఉంచడానికి తగిన గోదాములు ఇతరత్రా ప్రదేశాలు అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా ధాన్యపు సంచులను తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ధాన్యపు సంచులు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

### ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి....డీఆర్డీఓ పీడీ విజయలక్ష్మి



**దస్తురాబాద్, మే 05 (జనంసాక్షి)**::మండల కేంద్రం లోని, రాంపూర్ గ్రామాల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీఓ పీడీ విజయలక్ష్మి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను డిఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లారు. ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోసి 20 రోజులు అయిందని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నేటికి పది రోజులు గడిచినా ఇంకా ధాన్యం కొనుగోలు చేయట్లేదని, సెంటర్ వద్ద సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని, రైతులకు సహకరించట్లేదని, సిబ్బంది ని మార్చాలని తమ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బోనస్ డబ్బులు ఐకేపీ సిబ్బంది రైతుల ఖాతాలకు కాకుండా ఇతరుల ఖాతాలకు మళ్ళించారని, కొనుగోలు చేసిన తర్వాత రసీదులు ఇవ్వకుండా, ధాన్యం మిల్లులకు తరలించిన తర్వాత తప్ప, తాలు పేరిట అదనంగా 3,4 కిలోలు కటింగ్ చేసి రైతులను నిలువునా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు కాంటాలు పెట్టి, హమాలీల సంఖ్యను పెంచి త్వరగా కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పీడీ మాట్లాడుతూ ఐకేపీ కేంద్రం నిర్వాహకులకు తగు సూచనలు చేసామని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు తెలిపామని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆమె కోరారు.రైతుకు అన్యాయం జరగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కేంద్రం నిర్వాహకులకు తెలియాచేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం పట్ల సంబరాలు

**నెరడిగొండ మే5(జనంసాక్షి):**తెలంగాణలోనూ కషాయ జెండా ఎగురవేస్తాం అని మండలభారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం రోజున మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ మూడు రాష్ట్రాల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా సంబరాలు మిన్నంటాయి. పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా పేల్చి,మిఠాయిలు పంచుకుంటూ జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ జెండా ఎగిరిందని, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ వంటి ప్రాంతాల్లో అరాచక పాలన అంతమై రామరాజ్యం సిద్ధించిందని హర్షం వ్యక్తం చేశారు.ఇక తదుపరి లక్ష్యం తెలంగాణే అని,రాబోయే ఎన్నికల్లో రాష్ట్రాన్ని మొత్తం కషాయమయం చేసేందుకు కార్యకర్తలు ఇప్పటి నుంచే సమరోత్సాహంతో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె శంకర్ మండల ఉపాధ్యక్షులు అడెపు రమేష్ గూడ రాజేందర్ రెడ్డి రామగుండ్ల సురేష్ ప్రధాన కార్యదర్శి రజింత్ కార్యదర్శి జాదవ్ భీంరావ్ మాజీ సర్పంచ్ కోట్నాక్ కోటేశ్వర్ పరుశురాం జాదవ్ మాజీ ఎంపీటీసీ ధురువ రాజు టౌన్ అధ్యక్షులు బాక్రె శేఖర్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి సిడాం సంతోష్ ప్రణిత్ తదితర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పారదర్శకంగా మీసేవ సేవలు అందించాలి: తహసీల్దార్ శ్రీదేవి



**కుబీర్, మే 05, (జనంసాక్షి):** కుబీర్ మండల నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన శ్రీదేవిని మండలంలోని మీసేవ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం తహశీల్దార్ శ్రీదేవి మీసేవ నిర్వాహకులతో మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు. మండలంలోని ప్రజలకు, ముఖ్యంగా రైతులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మీసేవ సేవలు పారదర్శకంగా అందించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా సహకరించాలని కోరారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, అజయ్, అవినాష్ తదితరులున్నారు.

## ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి

### సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ డిమాండ్



**బెల్లంపల్లి, మే 5, (జనంసాక్షి)**ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాళ్లపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ సృజల స్రవంతి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 11 వేల కోట్ల ఖర్చు చేసి దాదాపు 70 కిలోమీటర్లకు పైగా భారీ కాలువలు తీసి, బాహుబలి పైపులు తెప్పించి పనులకు శ్రీకారం చుట్టిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రీ డిజైన్ పేరుతో మేడిగడ్డ ప్రాజెక్టుకు తెరతీసిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను 1,50,000 కోట్లతో నిర్మించినా, అప్పటి ప్రభుత్వ కమిషన్ల కక్కుర్తితో, ఇంజనీరింగ్ లోపాలతో, కేసీఆర్ స్వయంకృతాపరాధాలతో మేడిగడ్డ రెండు ముక్కలు కాగా, అన్నారం సుందిళ్ల, బ్యారేజీలకు బుంగలు పడ్డాయన్నారు. మేడిగడ్డ ఖర్చులో సగం ఖర్చు చేస్తే పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఉమ్మడి జిల్లాలో కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాలకు ఎంతో మేలు జరిగేదని అన్నారు. ఇరుజిల్లాల పట్ల వివక్షత ప్రదర్శించి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును, కాగజ్ నగర్ లోని జగన్నాధపురం ప్రాజెక్టు, అడ ప్రాజెక్టు కాలువల నిర్మాణం పూర్తి చేయకుండా అప్పటి ప్రభుత్వం వివక్షకు గురిచేసిందన్నారు. ముఖ్యమంత్రి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు సందర్శించడానికి తాము వ్యతిరేకం కాదని, ప్రాజెక్టు నిర్మించాలని చిత్తశుద్ధిని, దృఢ సంకల్పాన్ని సభాముఖంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి ఎండి చాంద్ పాషా, మంచిర్యాల జిల్లా కార్యదర్శి, లాల్ కుమార్, జిల్లా నాయకులు బ్రహ్మానందం, చరణ్, మల్లేష్, శ్రీనివాస్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు



**తాండూర్, మే 05(జనం సాక్షి)**బిజెపి తాండూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐబీ సెంటర్లో విడుదలైన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో బిజెపి పార్టీ పశ్చిమబెంగాల్ అస్సాం పుదుచ్చేరి 3 రాష్ట్రాలలో విజయం సాధించిన సందర్భంగా టపాసులు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని దానికి నిదర్శనమే ఈ యొక్క ఫలితాలని అన్నారు. పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రంలో ప్రజలు ధర్మం వైపు నిలబడి బిజెపికి పట్టం కట్టారని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ సీనియర్ నాయకులు పులగం తిరుపతి చిలువేరు శేషగిరి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్ మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్ మండల కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాగులో మెలకువలు తెలుసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ



**బెల్లంపల్లి, మే 5, (జనంసాక్షి)**రైతులు సాగులో మెలకువలు తెలుసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యాన శాఖ – వ్యవసాయ శాఖ రైతు వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటల మార్పిడి చేయాలని రైతులకు సూచించారు. ఎరువుల వినియోగం, సేంద్రియ వ్యవసాయం గురించి వివరించారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫాం సాగులో మెలకువలు మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. రైతుల అనుభవాలను పంచుకున్నారు. ఈకార్యక్రమంలో ఏడిఏ రాజనరేందర్, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, ఎంపీడీఓ మహేందర్, బెల్లంపల్లి డివిజన్ వ్యవసాయ అధికారులు సుద్దాల ప్రేమ్ కుమార్, పుప్పాల సృజన, సుష్మ, వీరన్న, యమున జ్ ఉద్యాన అధికారులు తిరుపతి, అరుణ్, అర్చన, హెచ్ఈఓ శ్వేత, ఏఈఓలు, మాట్రిక్స్ కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు

## కానీపంటను అమ్ముకునేందుకు రైతన్న తంటాలు

### రైతులకు అందుబాటులో లేని వ్యవసాయ అధికారి



**సారంగాపూర్,మే6(జనం సాక్షి)**పంటలను ఆన్లైన్లో నమోదు చేయడం ఏఈవోల బాధ్యత ఫోన్ చేసిన స్పందించడం లేదని సారంగాపూర్ రైతు మాచర్ల పోశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు.చేతికొచ్చిన పంటను అమ్ముకోవడానికి నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక పోర్టల్లో పంట వివరాలు నమోదు చేస్తేనే రైతు పండించిన పంట వివరాల ప్రకారం కొనుగోలు సమయంలో అంతే విస్తీర్ణంలో సాగయిన పంటను కొనుగోలు చేసే అవ కాశం ఉంటుంది. అయితే ఎక్కడ తప్పు జరిగిందో మరి అధికారులే ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు చేయలేదో తెలియదుగాని మండలంలోని రైతుల మాత్రం ప్రస్తుతం చేతికి వచ్చిన మొక్క జొన్న విక్రయించుకోవడానికి రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే దాదాపు 400 ఎక రాలు ఆన్లైన్లో చూపించడంలేదు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయా ధికారులు మాత్రం తాము వివరాలు నమోదు చేశామని చెబుతున్నారు. ఆన్ లైన్ లో మాత్రం రైతుల వివరాలు కనిపించడం లేదు. ఇదే విషయమై వ్యవసాయ శాఖకు త్వరగా సమస్య పరిష్కరించకపోతే రైతులు ఇబ్బంది పడు తారని లేఖలో స్పష్టం చేశారు. ఇప్పటికే అకాలవర్షాల కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్న రైతులు మండుటెండలో మరికొంత కాలం పడి గాపులు కాసే పరిస్థితి నెలకొందని తెలిపారు. డిజిటల్ సర్వేతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం



**తాండూర్, మే 05(జనం సాక్షి)**ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని తాండూర్ చెందిన రైతు తిరుపతి తెలిపారు. బెల్లంపల్లిలో నిర్వహించిన రైతు వారోత్సవాలలో పామ్ ఆయిల్ సాగుపై తన అనుభవాలను పంచుకున్నారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతు ప్రభుత్వ ఉద్యోగిలాగా ప్రతినెల ఆదాయం పొందవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని అధికారుల సూచనల మేరకు సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు, ఈ కార్యక్రమంలో ఏ డి ఏ బెల్లంపల్లి, ఏటీఎం ఏ చైర్మన్, ఎంపీడీవో బెల్లంపల్లి, బెల్లంపల్లి డివిజన్ ఏవోలు ప్రేమ్ కుమార్, సుష్మా, వీరన్న, సృజన, యమున, ఏఈఓలు హెచ్ ఓ లు తిరుపతి అరుణ్, అర్చన హెచ్ ఈ ఓ శ్వేత , మాట్రిక్స్ కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్స్ రైతులు పాల్గొన్నారు.

# అధికారులు సాగునీటి ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచాలి

## ప్రభుత్వవిప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్



**మరిపెడ మే 5 (జనంసాక్షి)** నియోజకవర్గ పరిధిలోని సాగునీటి పారుదల శాఖ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయా లని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్ అధికారులను ఆదేశిం చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్అండ్ బి అతిథి గృహంలో నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్ ఏడు మండలాల ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మండలాల వారీగా సాగుతున్న నీటి పారుదల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పనులకు గల అడ్డంకులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించిపనులు ప్రారంభించాలని సూచించారు.మంజూరైన నిధులను సద్వినియోగం చేస్తూ, పనుల్లో నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు. రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా చెరువుల పునరుద్ధరణ, కాలువల మరమ్మతు పనులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు వ్యాపారవేత్తలు లేదా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు ఆగిపోతే సహించేది లేదని, అటువంటి వారిపై నివేదికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏడు మండలాల పరిధిలో ఏ ఒక్క గ్రామంలోనూ సాగునీటి సమస్య ఉండకూడదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన ఇరిగేషన్ డి.ఈలు, ఏ.ఈలు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మానవ హక్కులపై షార్ట్ ఫిల్మ్ పోటీల కు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు

## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05(జనంసాక్షి ):** జిల్లాలో ఆసక్తి కలిగిన వారు మనవ హక్కుల పై షార్ట్ ఫిల్మ్ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను జూన్ 30 వరకు సమర్పించాలని కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ మనవ హక్కుల కమిషన్ ఆద్వర్యంలో 2026 సంవత్సరానికి షార్ట్ ఫిల్మ్ పోటిలకు దేశ పౌరుల నుండి ఆన్ లైన్ ద్వారా ఎంట్రిలను ఆహ్వానించిందని, కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన వారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ పోటీలకు వయస్సు తో సంబంధం లేదన్నారు. ఆసక్తి కలిగిన వారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోటిలలో విజేతలకు ప్రధమ బహుమతి 2 లక్షలు, ద్వితీయ బహుమతి లక్ష యాభై వేలు, తృతీయ బహుమతి లక్ష రూపాయలు, వుందని తెలిపారు. ఆసక్తి కలవారు జూన్ 30 లోపు తమ ఎంట్రిలను google drive <'Çs□ hhrcshortfilm@gmail.com పంపించాలని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి.జిల్లా కలెక్టర్ హరితజిల్లాలోని ఆయిల్ ఫాం సాగు కోసం అర్హులైన రైతులు ముందుకు రావాలని ఆ దిశగా అధికారులు రైతులను అవగాహన పరచాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం రోజు సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన రైతు వారం పై ఆసిఫాబాద్ నియోజక వర్గ స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ రెవెన్యు యం. డెవిడ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కాండే అనిల్, ఆసిఫాబాద్, జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు ఇరుకుల్ల మంగ, కుడ్మేత విశ్వనాద్ , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నదిం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటి తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫాం సాగుకు అనుకూల మైన వాతావరణం ఉందన్నారు. సాగు నీరు సౌకర్యం కలిగిన రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ కుడా అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫాం సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చాన్నారు. ఆయిల్ ఫాం సాగు ద్వారా రైతులు అధిక లాబాలను ఆర్జించవచ్చన్నారు. ఆయిల్ ఫాం పంటకు చీడ పురుగులు,పశువులు, కోతుల బెడద ఉండదన్నారు. సంప్రదాయ పంటలైన పత్తి, వరి కాకుండా ప్రత్యాన్మాయ పంటల సాగు పై ద్రుష్టి సారించాలన్నారు. కూరగాయల పంటలను సాగు చేసి అధిక లాభాలను అర్జించవచ్చన్నారు. ప్రస్తుతము ఇతర దేశాల నుండి వంట నూనెలను దిగుమతి చేసుకుంటున్నామని అదే ఆయిల్ ఫాం సాగు పెరిగితే ఇక్కడే వంట నునేలు చౌకగా దొరుకుతాయన్నారు. ప్రతి ఒక్క రైతు తమ కుటుంబానికి సరిపడే పంటలను కూరగాయలను పండించు కోవడం ద్వారా ఎలాంటి అనారోగ్య బారిన పడే అవకాసం ఉండదన్నారు. రైతులు అదిక సంఖ్యలో ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలన్నారు. అధికారులు సలహాలు, సూచనలను పరిగనలోనికి తీసుకోవాలన్నారు. అనంతరం ప్రత్యామ్నాయ పంటలను వేసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్న రైతులను శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో రైతులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



కుబీర్, మే 05, (జనంసాక్షి): కుబీర్ మండలంలో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న అగ్నిప్ర మాదాల్లో మొక్కజొన్న, జొన్న పంటలు కోల్పోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ మండల శాఖ, కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మండలంలో జరిగిన వరుస అగ్నిప్రమాదాల వల్ల సుమారు 65 ఎకరాల్లో చేతికి వచ్చిన పంట కాలి బూడిదైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లముందే కాలిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు ఎకరానికి రూ. 1 లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. గతంలో కురిసిన వడగండ్ల వానలు, భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఇంతవరకు ఎలాంటి సాయం అందలేదని వారు విమర్శించారు. కేవలం సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా, క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి తక్షణమే ఆర్థిక సాయం అందించాలన్నారు. అలాగే రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ 'ఫసల్ బీమా యోజన' పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతుల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దత్తాత్రి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పడిపెల్లి గంగాధర్, జిల్లా ఎస్టీ మోర్చా నాయకుడు గులాబ్ నాయక్, జిల్లా కౌన్సెల్ సభ్యుడు పండిత్ జాదవ్, సర్పంచ్ మడి ప్రవీణ్, నాయకులు కందూరు సాయినాథ్, బందేల సత్యనారాయణ, బొమ్మెడి మల్లేష్, దొంతుల లింగన్న, డాంగే నాగేష్, సూర్యకాంత్, బాలాజీ కిసాన్ మోర్చా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు



**డోర్నకల్ :మే5(జనం సాక్షి )**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ జన్మదిన వేడుకలు మున్సిపల్ చైర్పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్పర్సన్ మాద లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో నాలుగు చలివేంద్రాలు ప్రారంభించి, ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడని కొనియాడారు ఈ కార్యక్రమంలోడాక్టర్ సాద్విజ, పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ జైన్, ఉపాధ్యక్షుడు యల్లవులహరికృష్ణ, ఏఎంసి డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు గారె రమేష్,రాంకోటేష్, బాదావత్ వీరన్న, బానోతు ప్రమీల రమేష్, హేమలత, కేశ బోయిన సంధ్య వెంకటేష్, తాళ్లూరి హనుమ,బిక్కసాని నల్లబోలు శ్రీనివాస్, మామిడి నాగరాజు, రమణ, దోమల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలీసుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం పుణ:ప్రతిష్ట



**బయ్యారం, మే 5(జనం సాక్షి):**మండలంలోని సింగారం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి కొందరు దుండగులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటన మండలంలో కలకలం రేపింది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి వచ్చి అంబేద్కర్ విగ్రహాన్ని ద్వసం చేసి పారిపోయినట్లు తెలుస్తోంది. సింగారం లో రెండు అంబేద్కర్ విగ్రహాలున్నాయి.ఒకటి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టించి నది కాగా మరొకటి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. బిఆర్ఎస్ పార్టీ విగ్రహ ప్రతిష్ట రోజున గ్రామంలో ఇరు పార్టీల మధ్య వాగ్వివాదాలు, ఆందోళనలు జరిగాయి. అదే విగ్రహం ఇప్పుడు ద్వసం అయింది.ఈ నేపథ్యంలో సోమవారం జరిగిన సంఘటన రాజకీయ కక్ష లా లేక ఆకతాయిలు చేసిన పనా అనే విషయమై పోలీసులు విచారణ జరుపుతున్నారు. సంఘటన తెలిసిన వెంటనే గార్ల, బయ్యారం సి ఐ రవీందర్ ఎస్సై ప్రశాంత్ బాబు,సిబ్బందితో కలిసి సింగారం చేరుకొని గ్రామస్థులతో చర్చలు జరిపారు.ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టకూడదని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని తెలిపి ధ్వంసమైన విగ్రహ స్థానంలో మరో విగ్రహాన్ని ప్రతిష్టించే వరకు ఇక్కడే ఉంటానని హామీ ఇచ్చారు.దీంతో గ్రామస్తులు యువకులు కూడా పోలీసులకు సహకరించారు. వెంటనే ధ్వసమైన విగ్రహాన్ని తొలగించే పనులు ప్రారంభించి నూతన అంబేద్కర్ విగ్రహాన్ని తెప్పించి మధ్యాహ్నం రెండు గంటల వరకు శ్రమించి ధ్వసమైన విగ్రహాన్ని తొలగించి దాని స్థానంలో నూతన విగ్రహాన్ని డిఎస్పిలు తిరుపతిరావు, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రతిష్ట చేశారు.

ఇటీవల కాలంలో పలుచోట్ల నాయకుల విగ్రహాల ధ్వంస మైనప్పుడు అనేక అవాంఛనీయ సంఘటన జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ తిరుపతిరావు సమీప ఎస్ఐలను, సిఐలను అప్రమత్తం చేసి సంఘటన స్థలానికి రప్పించారు. సుమారు 6 గంటలు అధికారులు అక్కడే ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సమయస్ఫూర్తితో వ్యవహరించిన సీఐ...సంఘటన జరిగిన విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమైన సిఐ రవీందర్ ఉన్నతాధికారులకు సమాచారం అందించి ఎస్సై ప్రశాంత్ బాబు,సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని గ్రామస్తులతోను,యువకులతో చర్చించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూశారు .కార్యక్రమంలో సి.ఐ.లు చంద్రమౌళి,పవన్ కుమార్ఎస్సైలు తిరుపతి, వంశిదర్ కోటేశ్వరరావు, సాయికుమార్,రాజ్ కుమార్,స్థానిక సర్పంచ్ సరస్వతి,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

### ఉద్యానవన, ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు

**ములుగు ప్రతినిధి,మే 05(జనంసాక్షి).**రైతులకు ఆయిల్ ఫామ్ పంట తో అధిక లాభాలు చేకూరే అవకాశం ఉందని, ఉద్యానవన, ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు ఆసక్తి చూపాలని జిల్లాఅదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యానవనశాఖ అధికారి డి సంజీవరావు అధ్యక్షతన మంగళవారం ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై,రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ రైతులు సేద్యం చేసే పంటల డిమాండ్ సప్లై లపై ధర నిర్ణయం అవుతుందని, మార్కెట్లో డిమాండ్ కలిగిన పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.

నిత్యవసర సరుకుగా ఉన్న వంట నూనె నిల్వలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఆయిల్ పంటకు మంచి డిమాండ్ ఉందని రైతులు ఆయిల్ ఫామ్ పంటపై ఆసక్తి కనబరుస్తూ ఇతర రైతులకు కూడా దాని ప్రయోజనాలను తెలియజేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు లో అంతర్గత పంటలను కూడా సేద్యం చేసుకోవచ్చని దీని ద్వారా రైతులు రెండు పంటల ద్వారా ఆదాయం లభించే అవకాశం ఉంటుందని, ఒకసారి ఆయిల్ ఫామ్ సాగుబడి చేస్తే 30 సంవత్సరాల వరకు నిరంతర పంట దిగుబడితో



ఆదాయం సమకూరుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలపై ప్రభుత్వం సబ్సిడీ కూడా అందించి రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ముందుగా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 1,069 మంది రైతుకు 3,562.40 ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని, ఒక ఎకరాకు ప్రభుత్వం వివిధ అంశాలలో 50 వేల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఉద్యానవన పంటలకు కూడా సబ్సిడీ అందిస్తుందని రైతులు పంట మార్పిడికి అంతర్గత పంటలు ఉద్యానవన పంటలపై జిల్లా రైతులు ఆసక్తి కనబరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఆత్మ కమిటీ చైర్మన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొల్లెపల్లి రాజేందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, డిసిఓ రామ్మోహన్, కె ఎన్ బయోసైన్స్ కంపెనీ యండి సుధా రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, రైతులు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై అధికారులతో జిఎం సమీక్ష

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఆర్థిక సంవత్సరం సంస్థ నిర్దేశిత లక్ష్య సాధనకు ప్రతీ ఒక్కరు రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకతకు ప్రతిఒక్కరు కృషిచేయాలని ఆర్కే 7 గని అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జిఎం మునిగంటి శ్రీనివాస్ కోరారు.ఈ సందర్భ ంగా జిఎం మాట్లాడుతూ గత అనుభవాలు బేరీజు వేసుకొని ఉత్పత్తి,ఉత్పాదకత,యంత్రాల వినియోగంపై ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గత ఏడాది స్వల్ప తేడాతో ఆర్కే7 గని ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోలేపోయిందని,ఈసారి నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధన దిశగా అడుగులు వేయాలన్నారు.ఓపెన్ కాస్ట్ గనులకు ధీటుగా భూగర్భ గనులు నడపాల్సిన ఆవశ్యకత నెలకొన్నది అన్నారు.మ్యాన్ పవర్ పూర్తి స్థాయిలో వినియో గించుకుంటూ రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ రాజేందర్,గని మేనేజర్ తిరుపతి,పిట్ ఇంజనీర్ ప్రవీణ్,సేఫ్టీ ఆఫీసర్ సంతోష్,సంక్షేమ అధికారి సంతన్,అసిస్టెంట్ మేనేజర్లు, అండర్ మేనేజర్లు,మైనింగ్ స్టాఫ్,సూపర్వైజర్లు,మైన్స్ కమిటీ మెంబర్లు,సేఫ్టీ కమిటీ మెంబర్లు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నీటి పర్యంతమైన నాయకులు

### మృతురాలి పాపను చూసి భావోద్వేగానికి గురైన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర



**రేగొండ, మే 05( జనం సాక్షి) :**తిరుమలగిరి గ్రామంలో ఘ నపు రం వాస్తవ్యులు బండారి రాజయ్య కుమార్తె, చక్రవర్తి హాస్పిటల్స్ సి ఈ ఓ సూర్య ప్రకాష్ సోదరి ఇటీ వల మృతి చెందగా మంగళ వారం తిరుమలగిరి గ్రామంలోని వారి నివాసానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చక్రవర్తి హాస్పిటల్ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృ తురాలి చిన్న పాపను చూసి మంత్రి సీతక్క,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భావోద్వే గానికి గురై బాధపడ్డారు. మృతురాలికి నివాళులు అర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. ములుగు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వైద్యులు, చక్రవర్తి హాస్పిటల్ సిబ్బంది పాల్గొ న్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్.... ఎస్ఐ చల్ల రాజు



**ములుగు/వెంకటాపూర్,మే05(జనం సాక్షి):**-ఈనెల 11 మరియు 12 తేదీలలో వెంకటాపూర్ మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిం చబడును. కావున వెంకటాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు సంబ ంధించిన వాలీబాల్ క్రీడాకారులు తమ యొక్క జట్లను మీ యొక్క గ్రామ పోలీసు అధికారి ద్వారా లేదా నేరుగా ఎస్ఐ వెంకటాపూర్ దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.మండల స్థాయిలో గెలుపొందినటువంటి ప్రథమ మరియు ద్వితీయ జట్లకు బహుమతి ప్రధానం చేసి ఈ రెండు జట్లను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుంది.అటువంటి జట్లకు గౌరవ జిల్లా ఎస్పీ ద్వారా ప్రథమ మరియు ద్వితీయ బహుమతి ప్రధానం చేయబడుతుంది.వెంకటాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాల యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియో గపరుచుకోగలరు.మీ యొక్క జట్ల వివరాలు నమోదు చేసుకోవడం కోసం వెంకటాపూర్ ఎస్సై ఫోన్ నెంబర్ 8712670083 నెంబర్ కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

# మధ్య దళారులను నమ్మి మోసపోవొద్దు

### సర్పంచ్ అజ్మీరా భరత్ నాయక్



**గూడూరు,మే05(జనంసాక్షి):**రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవొద్దని సర్పంచ్ అజ్మీరా భరత్ నాయక్ అన్నారు.మంగళవారం గూడూరు మండలం అప్పరాజుపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఏసిఎస్) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన ప్రారంభించారు.ఈసందర్భంగా సర్పంచ్ భరత్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం మద్దతు ధరను పొందాలని రైతులను కోరారు.రైతులు అరుగాలం కష్టపడి పండించిన ధన్యాన్ని,మధ్య దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని,తేమ 17 శాతం కంటే తక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని, వరి ఏ గ్రేడ్ రకానికి రూ,, 2389,సాధారణ రకానికి రూ,,2369 ప్రభుత్వం మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు.చెత్త,చెదారం,మట్టి పెళ్ళలు లేకుండా తూర్పాలు పట్టిన ధన్యాన్ని తీసుకురావాలని రైతులకు సూచించారు.ఈకార్యక్రమంలో నర్ర కుమార్,అమరేందర్ రెడ్డి, వార్డ్ సభ్యులు ఇస్లావత్ శ్రీను, చిల్కూర్ వెంకన్న,పిట్టల వెంకన్న,మాజీ సొసైటీ డైరెక్టర్ బండి వీరయ్య,రాజు,పిట్టల మధు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహణ



**గోవిందరావుపేట, మే(. జనం సాక్షి) 05.05.26.**గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామపంచాయతీలో మంగళవారం నాడు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ విప్రా సెక్షన్ ఆధ్వర్యంలో. విద్యుత్ భద్రతా వారోత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా డి ఈ పులసం నాగేశ్వరావు విచ్చేసి భద్రత వారోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఈ నాగేశ్వం రావు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణ, భద్రతా ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు.ఇళ్లలో, వ్యవసాయ పొలాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పిల్లలు భవనాలపై అడుకునేటప్పుడు తల్లిదండ్రులు వారిని గమనిస్తూ ఉండాలని భవనాల దగ్గర్లో ఎలాంటి వైర్లు ఉన్న సిబ్బందికి సమాచారం అందించాలని అన్నారు. రైతులు పంట పొలాల దగ్గర ఉన్న ట్రాన్స్ఫారాల కు కరెంటు సరఫరా కాకపోతే దగ్గరలో ఉన్న సిబ్బందికి సమాచారం అందించి విద్యుత్ శాఖ సిబ్బంది వచ్చేంతవరకు వేచి చూడాలని,ఎట్టి పరిస్థితుల్లో రైతులు పోయిన ఫీజులు వేయకుండా విద్యుత్ శాఖ సిబ్బంది వచ్చేంతవరకు ఎదురుచూడాలని రైతులను కోరినారు.ఐఎస్ఐ గుర్తు ఉన్న విద్యుత్ పరికరాలే వాడాలని,పాత వైర్లను తక్షణమే మార్చుకోవాలని సూచించారు.విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ ల వద్దకు పిల్లలను రానివ్వవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమం అనంతరం ప్రమాదాల నివారణపై కరపత్రాలు పంచి పెట్టినారు.ఈ కార్యక్రమంలో ఏడి వేణుగోపాల్, ఏఈ దేవ్ సింగ్, దండు రామచందర్, వేణు, తిరుపతి రెడ్డి, భూక్య సుమలత, సప్పిడి సంజన,సతీష్, వార్డు మెంబర్లు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గుర్తింపు వచ్చేలా కృషి చేస్తా



**హనుమకొండ ప్రతినిధి మే 5 (జనం సాక్షి) :**మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల నియోజకవర్గ పరిధిలోని సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గుర్తింపు గౌరవం వచ్చేలా కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి,ప్రజల్లోకి తీసుకెళ్లాలిఅన్నారు.మండలడ గ్రామ అధ్యక్షుల పదవి ఎవరికి అవకాశం వచ్చినా గౌరవించుకోండి అని,గ్రామాలలోని ప్రతి ఒక్క కార్యకర్త అభిప్రాయాలు తీసుకోవాలి తెలిపారు.జనాభా ఒ కులాల మెజార్టీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ కమిటీ వేయాలని సూచించారు.పార్టీని విమర్శిస్తే నాయకులు అవుతారని, ప్రజలు నమ్ముతున్నారని, అలా అనుకుంటే వ్యక్తిత్వాన్ని తగ్గించుకున్నట్లే అవుతారు అన్నారు.ఎవరు అధైర్యపడవద్దు అవకాశాలు రానివారు బాధపడొద్దు అని, అది ఒకరికి అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీలో పదవులు సాధించిన నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తుస్సుమన్న సహకార సంఘం పాత పద్ధతి లోనే కొనసాగింపు
## కొలువులు దీరినపాత పాలకవర్గం



**జనం సాక్షి 5 ఎల్కతుర్తి** మండల కేంద్రములో ఉన్న సహకార సంఘం సభ్యులు మళ్ళీ వెనక్కి వచ్చి కొలువు లు దిరారు గత 5నెల కింద ప్రభుత్వ ఆదేశాల మేరకు సహకారం సంగ సభ్యులు చైర్మెన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు పదవీవిరమణ చేశారు అనంతరం కొశీత్త మంది నాయకులు నామినేటెడ్ పోస్టుల కోసం చూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ డిసల్ చేసి కోర్టు తీర్పును అంగీకరిస్తూ పాత పద్ధతిలోనే పాత పాలక వర్గం చేతులనే పెట్టడం కోస మెరుపుగా మారింది. ఈ సందర్భంగా చైర్మెన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన తిరు డిసల్ అయిందని గతంలో ఏర్పడ్డ పాలకవర్గ ఆదేవిధంగా కొనసాగు తుందని కోర్టు తీర్పును అంగీకరిస్తూ ప్రతి ఒక్కరు గౌరవించాలని ఈ సందర్భంగా అన్నారు..

# కాంగ్రెస్ పార్టీ రోజులు లెక్క పెట్టుకోవాలి

## మెదక్ ఎంపీ రఘు నందన్ రావు



**మహబూబాబాద్ బ్యూరో, మే 05(జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ రోజులు లెక్క పెట్టుకోవాలని,మానుకోట రాళ్ల సాక్షిగా కాకతీయ రాజులు ఏలిన తెలంగాణ పై కాషాయ జెండా ఎగరడం ఖాయమని మెదక్ ఎంపీరఘునందన్ రావు అన్నారు.మహబూబాబాద్ కేంద్రం లోని బిజెపి కార్యాలయం లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో రఘునందన్ రావు మాట్లాడుతూ ఒక్క కేరళ లో గెలవగానే ఎగిరిపడవద్దని , నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి సింగిల్ డిజిట్ సీట్లు కూడా రాలేదన్నారు.తెలంగాణ లో బిజెపి అధికారం లో లేకున్నా , దూషించే వాళ్ళు ఉన్నా , సబ్ కా సాత్ సబ్ కా వికాస్ లక్ష్యంతో సమగ్ర అభివృద్ధి కి కృషి చేస్తున్నామని ,మామునూరు , ఆదిలాబాద్ లకు ఎయిర్ పోర్ట్ లు , నేషనల్ హైవేస్ ఇచ్చింది బీజేపీ నే అని గుర్తు చేశారు. తెలంగాణ లో పాత సి.ఎం కు పట్టిన గతే రెండున్నర సంవత్సరాల తర్వాత ఈ సీఎంకు అదే గతి పడుతుంధని హెచ్చరించారు.ఖమ్మం లో ముగ్గురు మంత్రులు ఉన్నా తడిసిన ధాన్యం , మొక్కజొన్నలు కొనుగోలు చేయడం లేధని, జిల్లా కు చెందిన కమీషన్ ల మంత్రి అని పేరుశీదన్నారు.లెఫ్ట్ పార్టీ లకు దేశ ప్రజల మద్దతు లేధని 5 రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలే నిదర్శనమని, కేరళ లో కమ్యూనిస్టు పార్టీ అవినీతి చేస్తే కాంగ్రెస్ గెలించిందినీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం లోకి వస్తుంధని జోస్యం చెప్పారు.తెలంగాణ లో అధికారం లక్ష్యం గా ప్రతి కార్యకర్త పని చేయాలని ,యూనిఫామ్ సివిల్ కోడ్ , మహిళా బిల్లు , డీలిమిటేషన్ బిల్లు , జమిలి ఎన్నికలు ఎవరికి ఇష్టం ఉన్నా లేకున్నా అమలు చేస్తామని మరోసారి పునరుద్ఘ ఘాటించారు.ఈ నెల 10 వ తారీకున జరిగే మోదీ సభను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా భాజపా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు , నాయకులు రాంచందర్ రావు , మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా మాజీ అధ్యక్షులు వద్దిరాజు రామచందర్ రావు, శ్యాం సుందర్ శర్మ, చీకటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి వెంట వెంటనే రైస్ మిల్లులకు ధాన్యం తరలించాలి



**మరిపెడ మే 5 (జనంసాక్షి)**జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, మెప్మా, తదితర శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, టార్పాలిన్స్, గన్ని సంచులు, మ్యాచ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, రవాణా చేయుటకు వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులను కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు, ప్రభుత్వ సూచనలు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఆదేశాల మేరకు మంగళవారం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం, తండ ధర్మారం, అబ్బాయిపాలెం, హేమ దుర్గా రైస్ మిల్లును, గ్రామాలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, అందుకు సంబంధించి రైతు వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు,ప్రస్తుత వాతావరణం మార్పుల చేర్పుల నేపథ్యంలో కేంద్రాల వద్ద నిలువ ఉన్న ధాన్యం వర్షంలో తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వాతావరణ మార్పుల వివరాలను రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలని తెలిపారు, లారీ కాంట్రాక్టర్స్, హమాలీలు,రవాణా చేయు సందర్భంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఎక్కడైనా కేంద్రాల నిర్వహణపై అవకతవకలు, అక్రమాలు జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు, రైతుల సౌకర్యార్థం ధాన్యం కేంద్రాల నిర్వహణ రవాణా తదితర సందర్భాలలో ఏదైనా సమస్యలు ఏర్పడితే వెంటనే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్ 7995050789 కు సమాచారం అందించాలని కోరారు, అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రమేష్, సివిల్ సప్లై మేనేజర్ నరసింహారావు మరిపెడ తాసిల్దార్ కృష్ణవేణి, ఆర్ ఐ శరత్ కుమార్ సెంటర్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా జనగణనను స్వీయ నమోదు చేసుకున్న
### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.



**ములుగు ప్రతినిధి,మే 05(జనంసాక్షి).**ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా జనగణన స్వీయ గణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి కలెక్టరేట్ కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు స్వీయ గనణలో తమ వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని అన్నారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ కొరకు https://se.census.gov.iఅ లింక్ ఓపెన్ చేసి మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఓటిపి నమోదు చేసి జిల్లా, పట్టణం, గ్రామం, పిన్ కోడ్ నమోదు చేయాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా స్వీయ గనణలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరుగుతుందని తదుపరి మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, ఎన్యూమ రేటర్లుకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన సమయంలో వచ్చిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు అందరూ జనగణన కార్యక్రమంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ప్రకాశ్, ఎస్ఓ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలు

**చిట్యాల, మే 05(జనం సాక్షి ):**మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటం మణారెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు పొండాల వీరస్వామి, పెరుమండ్ల రవీందర్, జంబుల చంద్రమౌళి, సాద మల్లయ్య, దామెర రాజు, చందు, కైలాపూర్ సర్పంచ్ కొడారి ఓదెలు, వేముల హరీష్, పుల్లూరి నారాయణరావు, జెట్టి కుమార్, చేరి రవీందర్, ముడతనపెల్లి రాజు, మేడిపల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అధికారుల సహకారంతో అభివృద్ధి చేశా

- కరోనా సమయంలో డివిజన్ ప్రజలను ఆదుకున్నాను
- 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పనా నవీన్
- శ్రీ కన్వెన్షన్ హాల్ లో విలేకరుల సమావేశం



**వరంగల్ ఈస్ట్, మే 05 (జనం సాక్షి)** ప్రజలు అధికారుల సహకారంతో డివిజన్లో అన్ని రకాల అభివృద్ధి పనులు చేసినట్లు 28వ డివిజన్ కార్పొరే టర్ గందె కల్పన నవీన్ అన్నారు. బుధవారంతో కార్పొరేటర్ పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా వరంగల్ హంటర్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ హాల్లో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కల్పన నవీన్ మాట్లాడుతూ 2021లో కార్పొరేటర్ గా మొదటిసారి గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల సమయంలో మొత్తం డివిజన్ క 24 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కాగా అందులో 6 కోట్ల రూపాయల పనులు పెండింగ్లో ఉన్నట్లు వివరించారు. డివిజన్లోని ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు సౌకర్యం కల్పించడమే కాకుండా మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించినట్లు తెలిపారు. వరంగల్ నగర మేయర్, కమిషనర్, అడిషనల్ కమిషనర్, డి ఈ, ఏ ఈ లు ఇతర సిబ్బంది అందరూ సహకరించినట్లు తెలిపారు. గందె నవీన్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాల పరిమితిలో 95% పనులు జరిగినట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, మాజీ మంత్రి కేటీఆర్, ప్రస్తుత మంత్రి కొండా సురేఖల సహాయ సహకారాలతో డివిజన్ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. 2023లో హంటర్ రోడ్ లో వరదలు వచ్చిన సమయంలో 17 లక్షల రూపాయలు ఖర్చులు పెట్టి జెసిబి ట్రాక్టర్లతో నీరు నిలవకుండా చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా వరద బాధితులకు సుమారు 1000 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. అదే విధంగా రెండున్నర లక్షలతో రోడ్లపై ప్యాచ్ వర్క్ చేసినట్లు చెప్పారు. మున్సిపల్ కమిషనర్, ఎంహెచ్ఓ ఇతర సిబ్బంది ఎంతో సహకరించారన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు పాదాభివందనం అంటూ గందె నవీన్ పొగిడారు. నిరంతరం ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

# పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**కాటారం మే 5( జనం సాక్షి ):**దేవరంపల్లి నుండి శంకరంపల్లి స్టేజి మధ్యలో ఒక పూర్తికాని చిన్న రోడ్డు బిట్టు మీద ప్రెస్ మీట్ పెట్టడం సిగ్గుచేటుగా అనిపిస్తున్నది. నిన్నటి రోజున మా నాయకుడు దుద్దిల శ్రీధర్ బాబు పైన శీను బాబు పైన మాట్లాడిన అవాకులను చావకులను తీవ్రంగా ఖండిస్తున్నారు.మీ పార్టీ అధికారంలో ఉండగా నువ్వు అధికారంలో ఉన్నప్పుడు మంథని నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి ఎలా ఉండేదో చెప్పనవసరం లేదు ఈరోజు మీరు రోడ్ల గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా అనిపిస్తున్నది అని మాట్లాడారు.2023 బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సాంక్షన్ అయిన రోడ్డుని కమీషన్లు దండుకోవాలని ఆలోచనతో మీ బంధువైన సదరు కాంట్రాక్టర్ కి కాంట్రాక్టు ఇప్పించి ఆ రోడ్డుని ఇప్పటివరకు పూర్తికాకుండా చేసిన ఘనత తమరిది అని ఆరోపించారు.మూడు కోట్లు పెడితే ఈ రోడ్డు పూర్తయితుంది మూడు కోట్లు పెట్టలేక ప్రజలని మోసం చేస్తూ ఓట్లు దండుకుంటున్నాడు అని మాట్లాడుతున్నావ్. అయ్యా పుట్ట మధు ప్రజలని మోసం చేసే అవసరం మా నాయకుడు శ్రీధర్ బాబు గారికి లేనేలేదు అది మంథని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసుమీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రోడ్ల పరిస్థితి వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని మంథని నియోజకవర్గ ప్రజల ఇబ్బందిని చూడలేక మీ హయాంలో కూడా రోడ్ల మరమ్మతులు చేపించిన ఘనత శ్రీధర్ బాబు ది అని పేర్కొన్నారు . మా నాయకుడు అభివృద్ధి చేస్తలేదు అని మాట్లాడుతున్నావు మా నాయకుడు వివిధ విదేశాల నుండి పెట్టుబడులను తీసుకొస్తూ మొన్నటి రోజున కూడా మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని కోట్లాది రూపాలు తీసుకొస్తూ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మంథని నియోజకవర్గాన్నీ తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాడు. మా నాయకుడు చేసే మంచి నీ కనబడడం లేదా కనబడినా నీ కనులు ఓర్వలేక పోతున్నాయా పేర్కొన్నారు. ఇంకొకసారి నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడండి మా నాయకుడు ఈ ప్రాంతా అభివృద్ధి ప్రదాత దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు శీను బాబు పైన బురద చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునేదే లేదు. ప్రతిపక్షంలో ఉన్నాం మైకు దొరుకుతే ఇష్టం వచ్చినట్టు మాట్లాడొచ్చు అని భ్రమించి ఇష్టానుసారంగా మాట్లాడితే మాత్రం మంథని నియోజకవర్గ రోడ్లమీద తిరిగే పరిస్థితి కూడా ఉండదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# ఒక్క సిసి కెమెర వంద మంది పోలీసులతో సమానం




## కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి

**జనం సాక్షి4 ఎల్క తుర్తి** సోమవారం రోజున కాజీపేట ఏ సి పి ప్రశాంత్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ ఫైల్స్ ను పరిశీలించి వారి ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్నటువంటి 20 గ్రామపంచాయతీ సర్పంచ్ లతో స్థానిక పోలీస్ స్టేషన్ లో సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా అన్నారు గ్రామ సర్పంచ్ లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని రోడ్లు విశాలంగా ఉన్నందున వాహనదారులు అతివేగంగా వెళ్లడం వలన రోడ్లు దాటుతున్న ప్రజలు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్క గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అన్నారు ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఇతర దొంగతనాలు దాడులు జరుగుతున్న క్రమంలో ఈ సిసి కెమెరాల వలన 90% వరకు అరికట్టవచ్చని అన్నారు శాంతి భద్రత దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని అన్నారు ప్రతి గ్రామంలో సిసికెమెరాలపై దృష్టి నీ సారీశీ చాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ పులి రమేష్ ఎస్సై నరసింహారావు పోలీస్ సిబ్బంది తో పాటు సర్పంచులు వీరనారాయణ గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు (పోరం అధ్యక్షులు)తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు హాజరయ్యారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన సర్పంచులు



**మల్హర్, మే05(జనంసాక్షి)**భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఇప్పలపల్లి, కొయ్యూరు, ఎడ్లపల్లి గ్రామాల్లో వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు జంగిడి శ్రీనివాస్, కొండ రాజమ్మ, అబ్బినవేని లింగస్వామి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండ ధాన్యం కొనుగోలు చెయ్యాలి అని ఏదైనా సమస్య రైతులకు ఉంటే మా దృష్టికి తీసుకరావాలి అని సర్పంచ్ లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు దేవేందర్, లకావత్ సవేందర్, రమేష్, గ్రామ వార్డు సభ్యులు, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్లు కటకం శ్రీనివాస్, ఎడ్ల నారాయణ, మండల నాయకులు, సీఈఓ సంతోష్, ఏఈఓ అనూష, రైతులు, హమాలీలు పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన



**శాయంపేట, మే 5( జనం సాక్షి)**భూపాలపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి జన్మదినం సందర్భంగా శాయంపేటలో ని ఎస్ వి కే కే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ముందుగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. అనంతరం క్యాంపు కు తరలివచ్చిన జనానికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యల తో బాధపడుతున్న 130 మందికి పరీక్షలు నిర్వహించారు. వినికిడి లోపంతో బాధపడుతున్న 30 మందికి పరీక్షలు చేసి పరికరాలు అందించారు. అదేవిధంగా వికలాంగుల కోటాలో నలుగురికి వీల్ చైర్స్, ఐదుగురికి ట్రై సైకిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్ నిర్వాహకులు వైనాల రాజేందర్ మాట్లాడుతూ హెల్త్ క్యాంపునకు తరలివచ్చిన జనానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనేక రకాల సమస్యలతో బాధపడుతున్న వారికి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వెంకటరమణ రెడ్డి జన్మదినశీ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సర్పంచ్ మామిడి అశోక్, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, నాయకులు ధనుంజయ్, సంతోష్, విజయ్ గౌస్, సదానందం, ప్రసాద్, రమేష్, ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, మే 05( జనం సాక్షి)** :మండలంలోని జుక్కల్ గ్రామం లోని బి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదలపై నిర్వహిం చిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు పంట మార్పిడి పద్ధతులను అవలంబించి,ఉద్యానవన పంటలు, ఆయిల్ ఫామ్ సాగును పెంచుకోవాలని సూచించారు.దీంతో రైతుల ఆదాయం పెరిగి ఆర్థికంగా బలపడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,ఉద్యానవన శాఖ అధికారి సునీల్,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి ,ఎమ్మార్వో వసంతరావు, ఎంపీడీవో జయశ్రీ, గుంటూరు పల్లి సర్పంచ్ నాగ మల్లేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుట్టుల తిరుపతి పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల కేంద్రంలో ఘనంగా మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు



**టేకుమట్ల మే 05 జనంసాక్షి** టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి భూపాలపల్లి ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క సమస్యల పరిష్కారం చూపే నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డి అని అన్నారు. వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖంగా ఉండాలని మళ్ళీ భూపాలపల్లి ప్రజలకు సేవ చేసే అవకాశం ఆ దేవుడు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల ముఖ్య నాయకులు ఆది రఘు బందెల నరేష్, పోతనవేణి ఐలయ్య, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి ఉదమారి మహేష్, మారం లింగారెడ్డి, కొండ్ర ఓదెలు,బోండ్ల మహేష్, టౌన్ ప్రెసిడెంట్ నిమ్మల స్వామి సర్పంచులు మాట్ల శ్రీనివాస్ పిట్టల వీరస్వామి మేకల రాజు, రమ దేవేందర్,నాయకులు చెలకాని రాకేష్,నేరెళ్ల సునీల్, నేరెళ్ల శంకర్,పసరగొండ లక్ష్మణ్,ఓదెల రాజు,మచ్చ శ్రీకాంత్,మారపల్లి కొమురయ్య,మచ్చ రాజయ్య, మాదారపు కుమారస్వామి, తిప్పనవేని యుగంధర్, తిప్పనవేని శ్రీకాంత్,శెట్టి లక్ష్మీ నరసయ్య,ఎల్లవేణి భాగ్యలక్ష్మి,సరికొమ్ముల ప్రభాకర్ కొలువురు సునీల్ మాదారపు మల్లికార్జున్ కొలుగూరినాగరాజు ఓరుగంటి రాజేందర్ తుమ్మ ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాగేల్లి ప్రసాద్ కు పీహెచ్ డి పట్టా ప్రధానం



**నల్లబెల్లి, మే 05 (జనంసాక్షి):** కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో నాగేల్లి ప్రసాద్ ప్రతిభను చాటుకున్నారు. ఆయనకు కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్ డి) పట్టాను కాకతీయ యూని వర్సిటీ 2026 సంవత్సరానికి గాను అధికారి కంగా ప్రధానం చేసింది. కాకతీయ విశ్వవిద్యాల యంలో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ రమణ నాగవెల్లి గౌరవనీయమైన మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన సాగింది."రియల్ టైమ్ కంప్యూటింగ్ సిస్టమ్స్ కోసం ఆప్టి మైజేషన్ టెక్నిక్స్ ఉపయోగించి ప్రకృతి ప్రేరేపిత అల్గారిథమ్స్"అనే అంశంపై చేసిన ఈ పరిశోధన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రంగంలో గణనీయమైన సహకారాన్ని అందించినట్లు విశ్వవిద్యాలయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ప్రసాద్ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన సాధించిన ఈ విజయం పై సహచరులు, మిత్రులు,విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పసర ఎస్సై తాజుద్దీన్



**గోవిందరావుపేట. మే. 05.05.26. (జనం సాక్షి).** :ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలంలో పసర పోలీస్ స్టేషన్ పరిధిలో 6.7.8. తేదీలలో క్రీడాకారులు రిజిస్టర్ నమోదు చేసుకోవాలని.మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ 11.12.13 నిర్వహించనున్నట్లు పోలీస్ అధికారులు ఎస్ ఐ తాజుద్దీన్ తెలిపారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, పస్రా సిఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ఐ తాజుద్దీన్. ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా. ఎస్ఐ తాజుద్దీన్. మాట్లాడుతూ యువతకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంచుతాయని తెలిపారు.టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు తమ పేర్లను పస్రా పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు.మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన మొదటి రెండు జట్లకు జిల్లా స్థాయిలో ఆడే అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం మరియు పోలీస్ శాఖతో సత్సంబంధాలు పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని వెల్లడించారు. పాల్గొనదలచిన జట్లు తమ గ్రామ పోలీసు అధికారులను కూడా సంప్రదించవచ్చని సూచించారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:పస్రా పోలీస్ స్టేషన్:8712670086,ఎస్ఐ తాజుద్దీన్: 8712670085.

# ముగ్గురు గంజాయి రవాణాదారుల అరెస్ట్

### 2.310 కిలోల గంజాయి స్వాధీనం




**రేగొండ,మే 05( జనం సాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తపల్లిగోరి పోలీస్ స్టేషన్ పరిధిలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అద్దుకునే క్రమంలో పోలీసులు సమర్థవంతంగా చర్యలు తీసుకొని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి 2.310 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.మంగళవారం ఉదయం విశ్వసనీయ సమాచారం మేరకు సీఐ కర్ణాకర్ రావు ఆదేశానుసారం ఎస్సై సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బృందం,సిసిఎస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్ లో భాగంగా భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలం జెంషెడ్ బేగ్ పేట బ్రిడ్జ్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని బ్లాక్ కలర్ పల్సర్ బైక్‌పై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని ఆపడానికి ప్రయత్నించగా, వారు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వెంటాడి వారిని అదుపులోకి తీసుకున్నారు.నిందితులు వీరే...రేగొండకు చెందిన బైరగాని గణేష్ (16), తాడ్వాయి మండలం నర్సాపురం గ్రామానికి చెందిన పాయం వర్షిత్ (17 ),వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన బీస ప్రవీణ్ (23) లను నిందితులుగా పోలీసులు గుర్తించారు.వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లను తనిఖీ చేయగా మొత్తం 2.310 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. దీని అంచనా విలువ సుమారు రూ.1,00,000/-. అలాగే గంజాయి రవాణాకు ఉపయోగించిన నంబర్ ప్లేట్ లేని పల్సర్ బైక్,మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరాలు వెల్లడించారు. నిందితులు ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లా సరిహద్దు ప్రాంతం నుండి గంజాయిని కొనుగోలు చేసి కొత్తపల్లిగోరి,పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు ఒప్పుకున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలనే ఉద్దేశ్యంతో ఈ అక్రమ వ్యాపారంలో పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానానికి హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న ప్రధాన నెట్‌వర్క్‌పై దర్యాప్తు కొనసాగుతోంది.జిల్లా ఎస్పీ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ "జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయి. ఇలాంటి నేరాలలో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తాము. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని" కోరారు.

# బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం



**గూడూరు,మే05(జనంసాక్షి):**బాల్యంలో వివాహం అనర్ధాలకు మూలమని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ అన్నారు.మంగళవారం గూడూరు మండలం అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆశా డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో వివాహానికి సరైన వయసు అమ్మాయిలకు 18 సంవత్సరాలు,అబ్బాయిలకు 21 సంవత్సరాల వయస్సు ఉండాలని,బాల్య వివాహాలను నివారించడానికి, లింగ సమానతను ప్రోత్సహించడానికి వీలుగా ఉంటుందని,సరైన వయసులో వివాహానికి అనేక లాభాలు వున్నాయని తెలిపారు.ముఖ్యంగా చిన్నపిల్లల వివాహాలను నిషేధించడం ద్వారా,చట్టం ద్వారా మౌలిక హక్కులను గుర్తిస్తుంది,బాల్య వివాహాల వల్ల వచ్చే శారీరక,భావోద్వేగ, మానసిక ఒత్తిడిలను నివారిస్తుందని ఆయన తెలిపారు.అంతేకాకుండా వివాహ వయసును ఆలస్యం చేయడం వలన అమ్మాయి శారీరక ద్రుడత్వం పెరిగి సరైన వయస్సులో గర్భ దారణ పొందవచ్చని,తన విద్యను కొనసాగించడానికి,వ్యక్తిగత వృత్తిపరమైన అభివృద్ధికి కొంత మౌలిక నైపుణ్యాలను పొందడానికి అవకాశం ఇస్తుందని,ఇది వారిని శక్తివంతులుగా మార్చుతుందని అది సమాజానికి తోడ్పడుతుందని అన్నారు.బాల్య వివాహాలు అమ్మాయిలకు ప్రతికూల ఆరోగ్యాన్ని కలిగిస్తాయని, మాతృ మరణ రేట్లు పెరగడం, బాల్య గర్భధారణలను తగ్గించడం ద్వారా,మెరుగైన ఆరోగ్య ఫలితాలను ప్రోత్సహిస్తుందని సరైన వయసులో పెళ్లి చేసుకుంటే, అమ్మాయి నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుందని, సంబంధాలను అర్థం చేసుకుని బాధ్యతగా ముందుకు సాగుతుందని, జీవిత భాగస్వామిని ఎంచుకోవడంలో జీవిత నిర్ణయాలలో స్పష్టత ఉంటుందని ఆయన తెలిపారు.అలాగే మహిళలను సామాజిక, ఆర్థిక,రాజకీయ జీవితంలో సంపూర్ణంగా పాల్గొనడానికి వీలు కల్పించడం ద్వారా సాధికారతను కల్పిస్తుందని, ఇది వారికి జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి,ఉన్నత విద్యను అభ్యసించడానికి తోడ్పడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకుడు పురుషోత్తమ్, ఎంపిహెచ్ఈఓలు,కేఎల్ఎన్ స్వామి,గోపిచంద్,పిహెచ్ఎన్ మేరి,సుపెర్వైజర్స్ ఫహీముద్దీన్,గణేశ్, హేమలత,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**బోథ్, మే 05(జనంసాక్షి)**అగ్ని ప్రమాదంలో పంటలు నష్టపోయిన బాధిత రైతులకు నష్టపరిహారం అందించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన మొక్కజొన్న జొన్న రైతు కుటుంబాలను శుక్రవారం పరామర్శించి అగ్ని ప్రమాదానికి గురైన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని అలాగే జొన్న మొక్కజొన్న పంటలను త్వరగా కొనుగోలు చేపట్టాలని అలాగే నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులకు అగ్ని ప్రమాదాలు సంభవించడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని వారందరికీ కూడా నష్టపరిహారం అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు..ఆయన వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ సంధ్య రాణి,సర్పంచ్ ఆకుల అనిత,శ్రీధర్ రెడ్డి,సురేందర్ యాదవ్ మల్లయ్య ,రవీ,ప్రశాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారాయపూర్ గ్రామ అభివృద్ధే లక్ష్యం

- మంత్రి పొన్నం సహకారంతో ప్రతి గ్రామ పంచాయతీకి అభివృద్ధి ప్రణాళికలు..
- సర్పంచుల పోరం మండల అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు

**ఎల్కతుర్తి (జనంసాక్షి) :** మండలములోని వీరనారాయణపూర్ గ్రామ ములో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందు వరుసలో ఉంటానని సర్పంచ్ ప్రకటనలో తెలిపారు గ్రామ పంచాయతీ ఎన్నికలలో వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తానని వేసవిలో ప్రజలు త్రాగునీటి కి ఇబ్బంది కలగకుండా గ్రామంలో ఉన్న రెండు బోర్లను రిపేరు చేసి ప్రజలకు తాగునీరు అందించుటకు కృషి చేసినట్లు తెలిపారు రానున్న రోజులలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావలసిన మౌలిక వసతులతో పాటు సదుపాయాలు ఏర్పాటు చేసి విశాలమైన రోడ్లు గ్రామములో.తడి చెత్తా పొడి చెంత వేరు చేసి వార్డ్ సభ్యులతో కార్యాచరన వేస్తున్నామని అన్నారు ప్రజలు నామీద గౌరవంతో నమ్మకంతో సర్పంచిగా గేలిపించి అవకాశాన్ని కల్పించారని వారికి ఎల్లవేళలా అండగా ఉండి గ్రామాన్ని మరింత అభివృధి దిశగా తీసుక వెళ్తానని పుల్లూరి శ్రీధర్ రావు ఈ సందర్భంగా అన్నారు అలాగే మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ సహాయంతో గ్రామాన్ని అభివృద్ధి









పథకంలో నడిపించుట కు ఫైలెట్ ప్రాజెక్ట్ కింద.సి సి రోడ్లు 97 మంది లబ్ది దారులకు ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేశామని . కాగా మొత్తం .4కోట్ల 8లక్షల రూ సాశీక్షన్ బ్యాంకుల్లో జమ అయినట్లు శ్రీధర్ రావు అన్నారు అనగా 42ఇండ్లు పూర్తి అయి మిగిత ఇండ్లూ రూపు లెవెల్ వరకు వచ్చాయని నూత నా గ్రామ పంచాయతీ భవనాన్ని గత 10 ఏండ్ల కింద అప్పటి సర్పంచి నార్లగిరి శ్రీనివాస్ చదిరం వసంత నగేశ్ ఆధ్వర్యములో పంచాయతీ భవనాన్ని శంకుస్థాపన చేసి కొంతవరకు కట్టించి మిగతా పనులు పెండింగ్ లో ఉన్నందున పంచాయతీ కార్యాలయం లేక ఇబ్బందులు పడుచున్నామని ప్రస్తుతం గ్రామ పంచాయతీ కార్యాలానికి 10లక్షలవరకు ఖర్చు అవుతుందని అలాగే ఇట్టి విషయాలను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లమాని గుర్తు చేశారు. 'గ్రామంలో మంచినీటి ఎద్దడి లేదు" సర్పంచ్ గ్రామములో స్వంత ఖర్చులతో పలు అభివృధి పనులను పూర్తి చేస్తున్నామని 25ఏండ్ల కింద వేసిన పైపులైన్ ద్వారా నీటి సమస్య మారిందినీ రాబోయే రోజుల్లో పైపులైన్ ను అందుబాటులోకి తీసుకు వస్తానని అన్నారు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంచినీటి ట్యాంక్ లు మురికి కాలువలు శుభ్రం చేస్తూ రోడ్లు పై చెత్త చెదారం లేకుండా చూస్తున్నామని అన్నారు , గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడిపించుట కోసం, స్వచ్ఛంధగా కమిటీ లు వేస్తూ విద్య వైద్యం ఉపాధి అవకాశాలు మెండుగా ఉండే విధంగా గ్రామంను మరింత అభివృద్ధి చేయాలన్న దృడ సంకల్పముతో ముందుకు వెళ్తున్నామని శ్రీధర్ రావు మీడియాతో అన్నారు.

# పెరుగు ఆరోగ్యానికి మెరుగు!

తగ్గాలనుకునే వారు మజ్జిగను క్రమం తప్పకుండా సేవిస్తే చాలా చక్కటి ఫలితం ఉంటుంది. అంతేకాకుండా వేసవిలో మజ్జిగను సేవిస్తే చలువ చేస్తుంది. ఇది శీతల పానీయాలు, కొబ్బరి బొండాల కంటే కూడా చాలా మంచిది. వేడి చల్లార్చిన అన్నానికి మజ్జిగను చేర్చి కొత్తిమీర, పుదీనా, కరివేపాకు కలుపుకొని పెరుగు అన్నం తినడం వల్ల బక్కగా ఉన్న వాళ్ళు లావుగా అవుతారు. గర్భవతులకు వేసవిలో ఇది చాలా మంచిది. అధికంగా తీసుకుంటే వాతం కూడా చేస్తుంది.

## ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న యువతి యువకులు ఇంటర్వ్యూకి హాజరు కావాలి

- ఎంపీడీవో రవీంద్రనాథ్

**మహదేవపూర్, మే5 (జనంసాక్షి):** ఆర్థిక సంవత్సరం 2025 -26 వార్షిక ప్రాణాలిక లో భాగంగా షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కోసం వివిధ యూనిట్లకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరూ. ఈనెల మే 8 శుక్రవారం రోజున ఉదయం 11-00 గంటలకు మహదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించబడుతుంది. దరఖాస్తుదారులు హాజరుకావాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఆన్లైన్ దరఖాస్తు పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం ,తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత జారీ చేయబడిన కుల ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ సర్టిఫికెట్, వ్యవసాయానికి సంబంధించిన పట్టాదారు పాసుబుక్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, వంటి అన్ని వర్జినల్ పత్రాలను తీసుకొని మా హృదయపూర్వక మండల ప్రజా పరిషత్ కార్యాలయం హాజరు కాగలరని ఎంపీడీవో తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులతో వృద్ధుడి ఆత్మహత్య

చెన్నారావుపేట, మే 5 ( జనం సాక్షి): ఆర్థిక ఇబ్బందులతో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం...ఇదే గ్రామానికి చెందిన చెన్నూరి ఎల్లయ్య(65) గత పది సంవత్సరాలుగా తన భార్య సుశీల ఆరోగ్యం బాగా లేకపోవడంతో మంచాన పడి ఉండడంతో ఆమె బాగోగులు చూసుకుంటున్నాడు. గత కొద్దిరోజులుగా అతని ఆర్థిక పరిస్థితులు బాగా లేక తన భార్య సుశీలను చూసుకోవడంలో మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. క్షణికావేశంలో మంగళవారం ఉదయం వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించాక పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి ఎంజీఎంకు తీసుకెళ్లారు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు చెన్నూరి స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# రైతులు వేసవి కాలం అప్రమత్తంగా ఉండాలి

## ఎస్సై అమూల్య

**టేకుమట్ల మే 05 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలంలోని కొంతమంది రైతులు మొక్కజొన్న వరి పంట కోశారు,, ఇంకా కొంతమంది రైతుల మొక్కజొన్న వరి కోత దశ లో ఉన్నాయి కావున ఎవరు కూడా పక్కన వారి పొలాలలో పంట తీసుకొని వెళ్లిన తరువాత మాత్రమే వ్యర్థాలను కాలబెట్టాలని రైతులకు ఎస్సై అమూల్య తెలియజేశారు. వేసవి వడగాల్పులకు విద్యుత్ వైరు కదిలి షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంది కాబట్టి కరెంట్ మోటార్ల వైర్లు తొలిగించి రైతులు మొక్క కంకులు ఎప్పటికి అప్పుడు బయట కు తీసుకొని వచ్చి అరబెట్టు కోవాలని టేకుమట్ల ఎస్ ఐ అమూల్య రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**తరిగొప్పుల (జనంసాక్షి) :** తరిగొప్పుల మండల కేంద్రంలోని శ్రీకృష్ణ గీతా మందిరం లోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ మే 10వ తేదీన హైదరాబాదులో జరిగిన ప్రధాన మోడీ భారీ బహిరంగ సభకు శ్రేణులను సిద్ధం చేయడంపై ఈ సమావేశం మోడీ మూడవసారి ప్రధాని అయ్యాక తొలిసారి వస్తున్నందుకు ఉన్న మండలం నుండి భారీ జనం తరలిరావాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలోజిల్లా సీనియర్ నాయకులు బండ ప్రసాద్, ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి కొన్ని రాజు, మండల ఉపాధ్యక్షులు తల కొక్కుల శ్రీనివాస్, బూతు అధ్యక్షులు బెల్లం రమేష్ ,మూడవత్ రవి నాయక్ , భూక్య శ్రీకాంత్ నాయక్, జొన్న గోని రాజు, అరవింద్ ,చిరంజీవి ,రఘు తదితరులు పాల్గొన్నారు.


# గాల్లోనే ఆరిపోతున్న గౌడన్నల జీవితాలు

- ప్రభుత్వం ఎక్సగ్రేషియా అందించి ఆదుకోవాలి
- తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్
- ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి నేరెళ్ల మొగిలి గౌడ్ మృతి చెందడం చాలా బాధాకరం



**మొగుళ్లపల్లి మే 05 (జనం సాక్షి) :** గాల్లోనే గౌడన్నల జీవితాలు ఆరిపోతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన మొగిలి గౌడ్ (50) ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో పిడిసిల్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. వృత్తినే జీవనాధారంగా చేసుకొని కుటుంబ బారాలను వెల్లదీసుకుంటున్న గౌడన్నలు తాటి చెట్లపై నుండి పడి మృత్యువాత పడుతుండడంతో..గౌడన్నల కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. గౌడన్నల జీవితాలకు భరోసాను కల్పించాలని, మృతి చెందిన నేరెళ్ల మొగిలి గౌడ్ కుటుంబం వీధిన పడకుండా రూ.10 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని, గౌడన్నలకు ప్రమాదాలు జరగకుండా ప్రత్యామ్నాయంగా కాటమయ్య రక్ష కవచం కిట్ల ను ప్రతి గౌడ కుటుంబానికి అందిచలని శ్రీపతిప్రభాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు

# తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా ఇప్ప మొండయ్య



**మల్హర్, మే05 (జనంసాక్షి) :** సహకార సంఘాల పిఏసిఎస్ పాత కమిటీలనే కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో, తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా ఇప్ప మొండయ్య తిరిగి బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ఆయన పునర్నియామకం ఖరారు కావడంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు పక్షపాతిగా పేరున్న మొండయ్య నాయకత్వంలో పీఏసీఎస్ మరింత అభివృద్ధి చెందుతుందని రైతులు ధీమా వ్యక్తం చేశారు.

# నేడు బుధవారం కొండాయి, చిన్నబోయినపల్లి గ్రామాల్లో ప్రజా దర్బార్

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి

**ఏటూరునాగారం, మే 05(జనంసాక్షి) :** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి తెలిపారు. ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలోని ఏయుపిఎస్ పాఠశాలలో బుధవారం ఉదయం 8గంటలకు, చిన్నబోయినపల్లి గ్రామంలోని ఏహెచ్ఎస్ పాఠశాలలో ఉదయం 10గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో ఏటూరునాగారం మండలంలోని కొండాయి, చిన్నబోయినపల్లి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.